| | | | | | |
|---|---|---|---|---|---|
| రాగం | : | తాళం | : | గానం | : అమృతవర్షిణి |
| రచన | : గురునాథ శర్మ | | | సంగీతం | : కె. రామాచారి |

# 193. ఏమైందే

ప ॥ ఏమైందే హృదయమా చిగురిస్తున్న చైత్రమా
ఏముందో తెలుపుమా ఎద లోతుల్లో మధురిమ
గమనిస్తున్న నీలోని కోరిక నది ఊరేగే తీరుగా
అడుగేస్తున్నా నీతోనే వీలుగా ఇది బాగుందే కొత్తగా ॥ ఏమైందే ॥

చ ॥ 1 ఏం మంత్రం వేశావే నాపై ఓ నేస్తం
తొలి తొలి ఆరాటం మొదలయ్యిందీ నిముషం
ఏకాంతం వద్దంటూ ఏదో సంకేతం
తెలియని ఆనందం కలిగిస్తోందీ పరువం
నిన్ను దాటి ఒక అలజడి వినబడి
సాగుతున్న పదములు ఇటు తడబడి
ఓపలేక పరుగాపలేక పులకించి పాడుతున్నా
తలపుల పులపుకు తపనలు పలికెను
తక ధిమ్మి తక తరికిట తకధిమి ॥ ఏమైందే ॥

చ ॥ 2 నా లోకం నాదంటూ నేనున్నానంటే
జతపడి గోరింకే ఎగిరొస్తానంటే వింతే
ఈ లోకం స్వర్గంలా కనిపిస్తూ వుంటే
ఎదిగిన ఊహల్లో విహరిస్తున్నానంతే
నిన్న మొన్న అసలెరుగని వలపులు
మొగ్గ తొడిగి అరవిరిసిన సిగ్గులు
ఉన్న చోట నన్నుండనీక ఊరించి జారుకుంటే
వరుసను కనుగొని వయసిది ఆడెను
తకధిమ్మి తక తరికిట తకధిమి ॥ ఏమైందే ॥